క్లుప్తంగా

బీసీలందరికీ బీసీబంధు ఇవ్వాలి



రుద్రూర్: బీసీలందరికీ బీసీబంధు ఇవ్వాలని బీజేపీ బీసీ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు రుద్రూర్‌లో నిరసన చేపట్టారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఉప ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని ఆరోపించారు. మండల అధ్యక్షుడు సతీష్, హరికృష్ణ, శివప్రసాద్, కుర్మాజీ సాయిలు, బైండ్ల బాల్‌రాజ్, కృష్ణంరాజు, విజయ్, గంగాధర్ పాల్గొన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

రుద్రూర్: వర్ని మండలం సత్యనారాయణపురం గ్రామపంచాయతీ కార్మికులపై పాలకవర్గం వేధింపులు మాని, వారిని విధుల్లో తీసుకోవాలని కోటగిరి మండల జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు జాకీర్ హుస్సేన్, సాయిలు డిమాండ్ చేశారు. కోటగిరిలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికులను విధుల్లో తీసుకోకపోతే 'చలో వర్ని' కార్యక్రమం చేపట్టి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నాయకులు పోశెట్టి, బ్రహ్మం, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



బోధన్: పట్టణంలోని 19వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శివసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌతంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఇందిరమ్మ కాలనీలో పర్యటించి, ప్రజల సమస్యలు అడిగితెలుసుకున్నారు. మురుగుకాలువలు, రోడ్లు లేవని, సరైన మంచి నీటి సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు పేర్కొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. నాయకులు భూమయ్య, మధుబాబు, రవికిరణ్, నర్సింలు, విజయ్, నరేందర్ పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు



బాల్కొండ: రాష్ట్ర మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాల్కొండ నియోజకవర్గంలో చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు మంత్రి వెంటే ఉన్నారన్నారు. వైస్ ఎంపీపీ శ్రీకాంత్, నాయకులు లింగాగౌడ్, తౌటు గంగాధర్, విద్యాసాగర్, సాగర్యాదవ్, రియాజ్, నరహరి పాల్గొన్నారు.

దరఖాస్తులపై సర్వే



ఆర్మూర్‌టౌన్: గృహలక్ష్మి పథకం దరఖాస్తులపై శనివారం అధికారులు సర్వే చేపట్టారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సరిగా ఉన్నాయ లేవా అని మున్సిపల్ అధికారులు పరిశీలించారు. అధికారులు రాజేశ్వరి, పింజఅశోక్, ఉదయ్‌శ్రీ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ



రుద్రూర్: కోటగిరిలో శనివారం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గంగాధర్ పటేల్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈసందర్భంగా 21 గొర్రెల చొప్పున 12 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సింగిల్ విండో చైర్మన్ కూచి సిద్దు, కుర్మ సంఘం అధ్యక్షుడు శంకర్, వెటర్నరి అసిస్టెంట్ సుధీర్‌గౌడ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గురుకులంలో కోతుల బెడద!

- తరగతి గదులు, వంటశాలలో సామగ్రిని ఎత్తుకెళుతున్న వైనం
- ఇబ్బందుల్లో పోచంపాడ్ గురుకుల విద్యార్థులు

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్ వద్ద గల బాలికల, బాలుర గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ పాఠశాలలో కోతుల బెడద రోజురోజుకు తీవ్ర మవుతుంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు పాఠశాలల్లో కలిపి సుమారు 1800 మంది విద్యార్థులు చదువుతున్నారు. గోదావరి సమీపంలో పాఠశాలలు ఉండటంతో నిత్యం వందల సంఖ్యలో కోతులు పాఠశాల చుట్టూరుగా తిరుగుతునే



బాలికల గురుకుల పాఠశాల వద్ద కోతులు

ఉన్నాయి. గోదావరి పరివాహక ప్రాంతాల్లోని వ్యవసాయ క్షేత్రాల నుంచి రైతులు కోతులను తరిమికొడుతున్నారు. దీంతో మందలకు కోతుల మందలు పాఠశాల వైపు వచ్చి చేరుతున్నాయి. పాఠశాల ఆవరణలో కోతులు ఉండటంతో విద్యార్థులు తరగతి గది నుంచి వసతి గృహానికి వెళ్లాలంటే విద్యార్థులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. బయటకు వెళితే చాలు కోతులు వెంటబడుతున్నాయి. దీంతో ఎటు వెళ్లిన తిప్పలు తప్పడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుక్కలకు సైతం బెదరకుండా..

పాఠశాలలోని వంటశాలలో కోతులు చొరబడి కూరగాయాలను, ఇతర సామగ్రిని సైతం ఎత్తుకుపోతున్నాయి. విద్యార్థుల సబ్బు బాక్సుల నుంచి కంపాక్స్ బాక్స్ వరకు ఏది ఉంచడం లేదు. కోతుల బెడద నివారణకు పాఠశాల ఆవరణలో కుక్కలను సైతం పెంచారు. కానీ వాటికి కూడ బెదరకుండ కోతుల మంద నిత్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కోతులు దాడిచేస్తాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ రహదారిపైన..

పాఠశాలలకు సమీపంలోని జాతీయ రహదారి 44పై కోతుల మంద నిత్యం సంచరిస్తున్నాయి. దీంతో రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతులు ఎదురు పడితేచాలు భయపడుతున్నారు. ముప్కాల్ మండల కేంద్ర శివారులో నిత్యం కోతుల మంద సంచరిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కోతులను బంధించి సుదూర ప్రాంతాలకు తరలించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.



ముప్కాల్ శివారులోని జాతీయ రహదారిపై..

ఇబ్బందులు పడుతున్నాం..

పాఠశాల ఆవరణలోకి కోతుల మంద నిత్యం రావడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నాం. ప్రతిరోజు ఇద్దరు కోతులను తరుముడికే పోతున్నారు. రైతులు పంటల నుంచి కోతులను స్కూల్ వైపు తరుముతున్నారు. శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నాం.

– చంద్రశేఖర్, ప్రిన్సిపాల్, బాలికల గురుకుల పాఠశాల, పోచంపాడ్

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ఆయుధాలు

ఆర్మూర్‌టౌన్: అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ఆయుధమని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. 'నమస్తే నవనాథపురం' కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శనివారం ప్రభుత్వ శాఖల అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి పట్టణంలో పర్యటించారు. పలు కాలనీలో తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిరాయత్‌నగర్‌లో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గంగపుత్ర సంఘానికి చెందిన 500 కుటుంబాలు జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రజక సంఘం సభ్యులు తమ సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కేనని తీర్మానం చేశారు. రూ.30కోట్లతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధిలకు భూమి పూజ చేశారు. అనంతరం ఆర్పీలకు గొడుగులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీతపవన్, వైస్ చైర్మన్ షేక్‌మున్ను, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

డిపాజిట్ రాకుండా ఓడిస్తాం..

పెర్కిట్(ఆర్మూర్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంపీ అర్వింద్ ఆర్మూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే డిపాజిట్ రాకుండా ఓడిస్తామని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో శనివారం పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పసుపు బోర్డు తెస్తానని ఎన్నికల్లో గెలిచిన ఎంపీ అర్వింద్, రైతులను ముంచిన నయవంచకుడన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

రుద్రూర్: ఉపాధిహామీ పథకం రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని డీఆర్‌డీవో పీడీ చందర్ నాయక్ సిబ్బందికి సూచించారు. రుద్రూర్‌లో శనివారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ– ప్రజావేదిక నిర్వహించారు. ఏడు రిజిష్టర్లు, హరితహారంరిజిస్టర్లు అప్‌డేట్ చేయలేదని సభ దృష్టికి డీఆర్‌పీలు తెచ్చారు. కొన్ని గ్రామాల్లో ఒకరికి బదులుగా మరొకరు పనికి వచ్చినట్లు, కూలీల సంతకాలు లేండానే వేతనాలు చెల్లింపు జరిగినట్టు గుర్తించామన్నారు. అధికారులు శ్రీనివాస్, బాల గంగాధర్, ఎస్‌టీఎం దత్తు, ఎస్ఆర్‌పీ మహేష్, జడ్పీటీసీ సరోజి గంగారాం, సర్పంచ్‌లు, జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



రుద్రూర్‌లో ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

సంక్షిప్తం

ఎస్సై ఉద్యోగానికి ఎంపిక

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామానికి చెందిన సట్లపల్లి పూజ ఎస్సై ఉద్యోగానికి ఎంపికైంది. ఈసందర్భంగా శనివారం ఆమెను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నాయకులు మార చంద్రమోహన్, జీవన్, సాయిబాబా గౌడ్ పాల్గొన్నారు.

రెడ్‌రన్‌లో బహుమతి ప్రదానం

మాక్లూర్: అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి 5కె రెడ్ రన్ నిర్వహించారు. ఈ రన్‌లో మాక్లూర్ మండలం దాస్‌నగర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని రోజా ద్వితీయ స్థానంలో నిలిచి రూ: 25వేల నగదు బహుమతి అందుకున్నారు. టీఎస్‌పీ కమీషనర్ డాక్టర్ రమేష్‌రెడ్డి సర్టిఫికేట్, జ్ఞాపికను అందజేశారు.

ఆర్మూర్‌లో వైద్య శిబిరం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్ కాలనీలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ 74మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. లయన్స్ అధ్యక్షుడు మోహన్‌దాస్, కార్యదర్శి పృథ్వీరాజ్, మనోహర్, చంద్రశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: రుద్రూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పనుల పరిశీలన

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మాల్లారెడ్డి చెరువును ప్రభుత్వం మినీ ట్యాంక్‌బాండ్‌గా తీర్చిదిద్దుతోంది. ఈసందర్భంగా శనివారం పనులను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌చౌహాన్, డీఈ భూమేష్‌లు పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. సానిటరి ఎస్సై మహేష్ ఉన్నారు.

హైకోర్టు జడ్జికి సన్మానం

బాల్కొండ: మెండోరాకు చెందిన అలిశెట్టి లక్ష్మీనారాయణ ఇటీవల హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. దీంతో శనివారం హైదరాబాద్‌లో ఆయనను ఉప సర్పంచ్ మచ్చర్ల రాజారెడ్డి కలిసి సన్మానించారు.

రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు..

చందూర్: నా మట్టి – నా దేశం కార్యక్రమంలో భాగంగా శనివారం చందూర్‌లో రిటైర్డ్ ఆర్మీ జవాన్ కల్లూరి సంజీవరెడ్డిని బీజేపీ నాయకులు సన్మానించారు. నాయకులు సంగం గంగాధర్‌గౌడ్, భూపాల్ రెడ్డి, శేషగారి శంకర్‌రెడ్డి, మహేష్, శివకిరణ్ ఉన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుడికి..

మోర్తాడ్: నామట్టి–నాదేశం కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు శనివారం స్వాతంత్య్ర సమర యోధుడు గోలిబార్ నర్సయ్యను సత్కరించారు. నాయకులు పుప్పాల నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మినర్సయ్య, దేవేందర్, గంగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మోర్తాడ్: మండలంలోని తిమ్మాపూర్‌కు చెందిన వివిధ పార్టీల యువకులు శనివారం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. నాయకులు రొక్కం మురళి, బద్దం రాజశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం హాసకొత్తూర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన ఆమోస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో బాధిత కుటుంబానికి శనివారం రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్ ప్రకటించారు. ఈ సహాయాన్ని బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తామని చెప్పారు. తక్షణ సహాయంగా రూ. 5 వేలు అందజేశారు. రవి, ప్రవీన్, శ్రీకాంత్,రమేశ్, శ్రీను,బద్దం రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

రుద్రూర్: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ వైద్యాధికారి విద్య సూచించారు. కోటగిరిలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆమె శనివారం పర్యటించారు. సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. అధికారులు గోవర్ధన్, హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి ఉన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

బోధన్: బోధన్ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ఎంపీ అర్వింద్ రూ.83 లక్షలు మంజూరు చేశారని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

బోధన్: పట్టణంలో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షురాలు అంజలి సంఘ జెండాను ఆవిష్కరించారు. నాయకులు ప్రసాద్, విగ్నేష్, శారది, ఆమన్న, ప్రశాంత్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

భక్తిశ్రద్ధలతో లలితా పారాయణం..



బాల్కొండ: మండల కేంద్రంలో అమృధార సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి లలితా నామ పారాయణం శనివారం రెండోరోజు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా యజ్ఞం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

జెండా బాలాజీ జాతర జెండా అందజేత




ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జెండాగల్లీలోని వెంకటేశ్వర ఆలయ ఆవరణలో శనివారం బాలాజీ జెండాకు సర్వసమాజ్ సభ్యులు, పోహార్ భరత్ కుటుంబ సభ్యుల సమక్షంలో ఆలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా వస్త్రాన్ని భరత్ కుటుంబ సభ్యులు సర్వసమాజ్ సభ్యులకు అందజేశారు. ఈనెల 19నుంచి జెండా జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. సర్వసమాజ్ కార్యదర్శి కర్తన్ దినేష్, ఉపాధ్యక్షుడు వైద్యరవీందర్, సంయక్త కార్యదర్శి రవి, ప్రజాఐక్య సమితి సర్వసమాజ్ సభ్యులుపాల్గొన్నారు.

నియామకం



మాక్లూర్: రాజీవ్‌గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ జిల్లా కో–ఆర్డీనేటర్‌గా మండలంలోని అడవి మామిడిపల్లికి చెందిన ఎనుగంటి గంగాధర్‌గౌడ్ నియమితులయ్యారు. శనివారం పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి గంగాధర్‌గౌడ్‌కు నియమాకపు పత్రాన్ని అందజేశారు. మండల మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, రాజేశ్వర్, భాస్కర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బోధన్: ఎమ్మార్పీఎస్ సాలూర గ్రామ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంటి, ఉపాధ్యక్షుడు ధమ్మన్‌గావ్ సుభాష్, ప్రధాన కార్యదర్శి కొండల్‌వాడి రాజు, సహాయ కార్యదర్శి అశోక్, కోశాధికారి కుంటన్ సాయికుమార్, ప్రచార కార్యదర్శి టన్నె రవిలను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి లింబూరి లక్ష్మణ్, గ్రామ నాయకులు లస్మన్న,లాలయ్య, హరిబాబు, వీరేశం, బాలయ్య, భూమయ్య పాల్గొన్నారు.

వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత



భీమ్‌గల్: ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్న భీమ్‌గల్ పట్టణానికి చెందిన నిరుపేద విద్యార్థిని మొండి నితీషాకు భీమ్‌గల్ భీమ్ ట్రస్టు వ్యవస్థాపకులు పర్స లింబాద్రి రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని వితరణ చేశారు. ఇటి చెక్కును శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, రిటైర్డు జిల్లా జడ్జి నిమ్మ నారాయణ విద్యార్థినికి అందజేశారు. అలాగే అడ్వొకేట్ ఎన్‌పి రాజు రూ. 25వేల ఆర్థిక సహాయం చేశారు. నితీషా చదువుకున్నన్ని రోజులు ప్రతి ఏటా రూ. 12,500 అందిస్తానని భీమ్ ట్రస్టు వ్యవస్థాపకులు పేర్కొన్నారు. ఇరిగేషన్ ఎస్ఈ నిమ్మ సంజీవ్, రిటైర్డు ఎస్పీ జాన్‌వెస్లీ, నిజాం కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్, రిటైర్డు లెక్చరర్ మెట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఫ్యాక్టరీని తెరిపిస్తాం

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి
- ఎన్డీఎస్ఎల్ కార్మికుల దీక్షకు మద్దతు

బోధన్: రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రాగానే మూతపడిన నిజాంషుగర్స్‌ను తెరిపించి నడిపిస్తామని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కెప్టెన్‌కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 8వ రోజు కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి, కార్మికుల పోరాటానికి మద్దతు తెలిపారు. టీపీసీసీ ప్రతినిధులు తాహెర్‌బిన్ హందాన్, గంగాధర్, అంతిరెడ్డి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, హరికాంత్ చారి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఖాజాఫయాజుద్దీన్, బాస్కర్, రాజేందర్ గుప్తా,కార్మికులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలి..

రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని అమ్దాపూర్, ఊట్‌పల్లి, రాజీవ్‌నగర్‌తండా గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. కాంగ్రెస్ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. అలాగే పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

శాకాహారం ఆరోగ్యదాయకం

బోధన్: శాకాహారం ఆరోగ్యదాయకమని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ కిరణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలో నేషనల్ వెజిటేరియన్ మూవ్‌మెంట్ అంబాసిడర్స్ అప్పల నాయుడు, కమలాకుమారి అధ్వర్యంలో 2కే రన్, అవగాహన సమావేశం నిర్వహించారు. ముందుగా 2కే రన్‌ను ఏసీపీ జెండా ఊపి ప్రారంభించారు. రన్‌లో పాల్గొన్న విద్యార్థులకు టీషర్టు, అల్పాహారం అందించారు. సమావేశంలో ఆర్డీవో, ఏసీపీలు మాట్లాడారు. రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు సాంబిరెడ్డి, యోగమాస్టర్ విశ్వనాథ్,మాధవీ, లయన్స్ క్లబ్ ప్రతినిధి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. తల్లీదండ్రులు తమ పిల్లలకు శాకాహార భోజనం, ధ్యానం ,సరైన జీవన విధానాన్ని నేర్పిస్తే ఎలాంటి ఒత్తిళ్లతో ఆత్మహత్యలు చేసుకోకుండా స్ఫూర్తిదాయకంగా జీవిస్తారని నిర్వాహకులు సూచించారు. మానసిక స్థిరత్వం కలిగి ఉంటారని పేర్కొన్నారు. అలాంటి సమాజ నిర్మాణమే వెజిటేరియన్ మూవ్‌మెంట్ లక్ష్యమని తెలిపారు.



బోధన్‌లో మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్



బోధన్‌లో శాకాహార 2కే రన్ సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం తమను వెంటనే క్రమబద్ధీకరించాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అలాగే మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్ష విధానం రద్దు కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలన్నారు. సీఐటీయూ నాయకులు కుతాడి ఎల్లయ్య, ఏఎన్ఎంలు ప్రేమల, అమృత, పద్మ, సుకన్య, విమల, రాధిక, కమల తదితరులు పాల్గొన్నారు.

బోధన్: సెకండ్, ఈసీ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఏఎన్ఎంల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16 నుంచి సమ్మె తలపెట్టామని ఆయన వెల్లడించారు. యూనియన్ ప్రతినిధులు భారతమ్మ, సంధ్యారాణి, శోభ, రేణుక, మల్లేశ్వరి, కవిత. పవన్, శంకర్, వెంకటేష్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో మానవహారం నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు

నిధులు మంజూరు చేయండి

బోధన్: పట్టణంలోని 10వ వార్డులో నిర్మిస్తున్న మున్నూర్‌కాపు కమ్యూనిటీ హాల్ కోసం రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేయాలని సంఘం ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే షకీల్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే స్పందించి రూ. 5 లక్షలు తక్షణమే మంజూరు చేశారని సంఘ ప్రతినిధులు తెలిపారు. కౌన్సిలర్లు తోకల లక్ష్మి గంగాధర్, సావిత్రి గంగాధర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే షకీల్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

రేపు రైతుల సమస్యలపై నిరసన



కమ్మర్‌పల్లి: పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలనే డిమాండ్‌తో సోమవారం వేల్పూర్ క్రాస్‌రోడ్ వద్ద రైతుల నిరసన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కమ్మర్‌పల్లిలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు భారీగా పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బోనగిరి భాస్కర్, గోపీడీ లింగారెడ్డి, పాలేపు నర్సయ్య, రాజేంద్రప్రసాద్, సింగిరెడ్డి శేఖర్, ఉట్నూర్ ప్రదీప్, సాయి, శ్రీనివాస్, పూజారి శేఖర్, శ్రీధర్, దీపక్, శైలెందర్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గదర్-2 (హిందీ) -11.20 6.15 ఓఎంజీ-2 (హిందీ) -2.55 9.50
స్క్రీన్-2 –	భోళా శంకర్ (తెలుగు) -9.10 12.30 3.50 7.10 10.30
స్క్రీన్-3 –	జైలర్ (తెలుగు) -11.15 2.40 6.05 9.30
స్క్రీన్-4 –	భోళా శంకర్ (తెలుగు) -12.00 బ్రో (తెలుగు) -3.20 ఉస్తాద్ (తెలుగు) -6.15 గదర్-2 (హిందీ) -9.30